విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

స్పందన వేదికను సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ హరిత పిలుపునిచ్చారు. సోమవారం కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, అనంతరం కార్యాలయంలో కమిషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

'మా కాలనీలో రోడ్డు నిర్మించండి సార్..!'

విశాలాంధ్ర -ఉదయ గిరి: వర్షం కారణంగా మండల పరిధిలోని సర్వరావబాద్ ఎస్సీ కాలనీలో ప్రధాన రహదారి లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారు. ఉన్న రహదా రి లో గోతులు వేపడంతో వర్షానికి మీరు నిలిచి బురద మయంగా మారి కాలు తీసి కాలు పెట్టే పరిస్థితి లేదని కాలనీవాసులు వాపుతున్నారు. ఈ మార్గంలో వృద్ధులు చిన్నపిల్లలు తరచూ జారి పడి ప్రమాదాలకు గురి అవుతున్నారు. గ్రామ సర్పంచ్ కు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పెడచెవిన పెడుతున్నారన్నారు. 'మా కాలనీలో రోడ్డును నిర్మించండి సార్..!' అని ఎన్నిసార్లు వేడుకున్నా ఫలితం శూన్యమని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కాకుటూరు పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య పనులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని కాకుటూరు పంచాయతీ లోని గ్రామా లలో శనివారం ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ నత్తా వర మ్మ కార్యదర్శి ఆది నారాయణ ఆధ్వర్యంలో కాకుటూరు పంచాయతీ లోని గ్రామా లలోని ప్రధాన వీధులన్నీ బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నత్తా వరమ్మ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజల ఆరోగ్యం కోసం పారిశుధ్య పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజ లందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నత్తా బాబూరావు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూళ్ల ఫీజుల దోపిడీ

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండల కేంద్రంలో ప్రైవేటు స్కూళ్ల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. అధిక ఫీజులు వసూలు చేస్తూ లక్షలు పెట్టుబడి పెట్టి కోట్లు గడిస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం మనకేం అవదులే అన్నట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కలువాయి లోని ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యం సిండికేట్ రూపంలో వేలకు వేలు ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళనలో ముంచె తున్నారు. ప్రభుత్వం నిర్ణీత ఫీజు నిర్ణయిస్తే వీరికి మాత్రం ఏమీ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఒకటి నుండి మూడో తరగతి వరకు రూ.11 వేలు నుండి రూ.12000 వేలు ఫీజులు, 4నుండి 6 వరకు 13 నుండి రూ.15000 వరకు ఏడు నుండి పదవ తరగతి వరకు రూ.16 వేలు నుండి రూ.29000 వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. కూలి నాలి పనిచేసుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డలైన బాగా చదువుకొని ఉన్నత మంచి స్థానాల్లో ఉండాలని కోరుకుంటున్న తల్లిదండ్రులు వారి ఆశయాలకు ప్రైవేటు స్కూల్లో యాజమాన్యం మాత్రం వారి తూట్లు పొడుస్తున్నారు. ఎవరైతే మాకేమి మాకు మాత్రం డబ్బులు వసూలు అయితే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారు అంతేకాకుండా ఇటీవల దసరా సెలవులు అప్పుడు ప్రాజెక్టు వర్క్ లో అంటూ ఆరు నోటు పుస్తకాలను 550 నుండి 650 వరకు వసూలు చేశారు బయట షాప్ లో కొనాలంటే వంద రూపాయల తో అయిపోతుంది . దీనిలో కూడా విద్యార్థుల్ని భయపెట్టి హింసిచ్చి వసూలు చేశారు మరియు పార్టీ పుస్తకాలు విషయంలోనూ ప్లే క్లాస్ వారికి వెయ్యి రూపాయలు ఎల్కేజీ వారికి 1500 నుండి రెండు వేల వరకు ఒకటవ తరగతి నుండి రెండవ తరగతి మూడవ తరగతి వారికి 2000 రూపాయలు నుండి 3500 రూపాయల వరకు, నాలుగవ తరగతి నుండి ఆరో తరగతి వరకు 3500 నుండి 5,500 వరకు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 5500 నుండి 8000 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు అంతేకాకుండా బెల్టు ఐడి కార్డు కోసం150 రూపాయలు నుండి 250 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. అంతేకాక వాన్ ఫీజులు బస్సు ఫీజులు, హాస్టల్ ఫీజు అంటూ వేల రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇవన్నీ సరిపోవంటూ స్కూల్ ఫీజు తో పాటు పరీక్షల నిర్వహణ ఖర్చు అంటూ ఒక్కొక్క తరగతికి వెయ్యి రూపాయలు నుండి రెండు వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఇలా జరుగుతున్న విద్యా శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇటు ప్రజలు అటు విద్యార్థుల తల్లిదండ్రులు అటువంటి స్కూల్లో యాజమాన్యంపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

ఆందోళనలో మెట్ట రైతులు

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలం బంగాళా ఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి వల్ల మండలం లో ఆదివారం వర్షం కురిసింది. నుంచి వర్షం రావడంతో మెట్ట రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన తుఫాను వల్ల ఇబ్బందులు పడ్డ రైతులు గత వారం రోజులుగా ఎండకాయడంతో ఊరట చెందారు. అయితే ప్రస్తుతం మళ్ళీ అల్పపీడనం వల్ల మూడు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన విషయం విధితమే. ప్రస్తుతం మండలంలో రైతులు మెట్ట పైర్లు సాగు చేసి ఉన్నారు. మినుము రైతులు మినుము కోత కు రావడంతో పలుచోట్ల మినుము కోతలు మొదలుపెట్టారు. పొలాల్లోనే మినుము ఓదేలు ఉన్నాయి. ప్రస్తుతం వర్షం వల్ల పొలాల్లో ఉన్న ఓదెలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పైర్లు ప్రస్తుతం కోతల సమయంలో వర్షం కురవడంతో తీవ్రంగా నష్టపోతున్నా మని వారు తెలిపారు. అదేవిధంగా పొగాకు పంట సైతం ప్రస్తుత వర్షం వల్ల పాడైపోయిందని పొగాకు రైతులు తెలిపారు. మండలంలోని వరి సాగు చేస్తున్న రైతులకు మాత్రం ఈ వర్షం ఊరట కలిగించింది.

రోడ్డు వేసి ప్రాణాలు కాపాడండి..

- చినుకు పడితే ప్రయాణం నరకప్రాయం..
- ప్రభుత్వం చొరవచూపాలని వినతి

విశాలాంధ్ర-మర్రిపాడు: అసలే ఇరుకైన రోడ్డు అడుగడుగునా గుంతలు ఇటీవల కురిసిన వర్షాలకు మరింత ప్రమాదకరంగా మారింది.మార్జిన్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. నందవరం నుంచి ఉదయగిరి వైపు సుమారు 55 కిలోమీటర్లు రోడ్డు అడుగడుగునా దెబ్బతిని గుంతలమయం అయింది. చుట్టుపక్కల 200 గ్రామాలను కలిపే ప్రధానమైన రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. నందవరం, ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు, చినమా చానూరు, పోలిరెడ్డిపల్లి, నందిపాడు గ్రామాల మధ్య పరిస్థితి దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. వున్న ఒక్క సింగిల్ రోడ్డు మార్జిన్లు దెబ్బతిని ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణాలు చేస్తున్నా మంటున్నారు. ప్రయాణికులు 20 కిలోమీటర్లు ప్రయాణించడానికి సుమారు రెండు గంటల సమయం పడు తుందని గోతులతో వాహనాలు పాడైపోతున్నాయి వాహనదారులు అంటు న్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాత్రి వేళలో అత్యవసర ప్రయాణాలు చేయడానికి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చినుకు పడితే ఈ రోడ్డు పై ప్రయాణించలంటే నరకప్రాయం గా తయారయిందని దీంతో ప్రమాదాలు జరిగి ఆస్కారం ఉందని వాహన దారులు, ప్రజలు తెలుపుతున్నారు. డబుల్ రోడ్డు కోసం అధికారులకు విన్నవించుకున్న పట్టించు కోవడంలేదని వాపోతు న్నారు.ప్రధాన పట్టణాలకు వెళ్ళడానికి ఎక్కువ సమయం పడుతుందం టున్నారు. ఆరు నెలల నుంచి వెంకటాపురం రిజర్వాయర్ కోసం గ్రావెల్ మట్టి తరలిస్తున్న టిప్పర్ల వల్ల రోడ్డు అధ్వానంగా తయారు అయిందన్నారు. అక్కడక్కడ గోతుల్లో కొందరు తాత్కాలికంగా నల్లరేగడి మట్టి పోయడంతో వాహనాలు జారి పోతున్నాయని ప్రభుత్వం చొరవచూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ సేవానాథమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర- మనుబోలు: క్రిస్మస్ పురస్కరించుకొని శ్రీ సేవానాథం ట్రస్ట్ ఫౌండర్ మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు లోని అన్ని చర్చిలలో స్వీట్ బాక్సును పంపిణీ చేశాడు. తాను రాలేక పోవడంతో వ్యక్తిగతంగా కలవలేకపోవడం వలన తమ ప్రతినిధులు ద్వారా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమను గుర్తించి తమ పండగను గుర్తుపెట్టుకొని మరి స్వీట్స్ పంపినందుకు శ్రీనాథ్ రెడ్డికి చర్చి పాస్టర్లు పీటర్ పాల్, ఫ్రాంక్లిన్ లు ధన్యవాదాలు తెలిపారు.

సచివాలయ ఏఎన్ఎం మృతి

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండలం వెన్నవాడ సచివా లయం పరిధిలో ఏఎన్ఎం గా విధులు నిర్వర్తిస్తున్న గంధం గీత ఆదివారం ఉదయం తన గ్రామంలో మృతి చెందారు. గతంలో గీత గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించు కొని ఉన్నారు. ఆదివారం ఉదయం గుండెనొప్పి ఎక్కువగా ఉండ డంతో అస్వస్థకు గురై కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆత్మకూరు ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సచివాలయ సిబ్బంది ఆమెకు నివాళులర్పించారు.

సుపరిపాలనకు పర్యాయపదం వాజ్‌పేయి

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాళెం: మండల బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గండి రఘురామయ్య ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 98వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ మనసులో మాట మన్ కీ బాత్ కార్యక్రమంను తిలకించారు. అనంతరం బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ప్రగతి చారిటీస్ బధిరుల ప్రత్యేక పాఠశాల (మూగ, వినికిడి లోపం గల పిల్లలకు) విద్యా సామగ్రి,పండ్లు పంపిణీ చేశారు. వాజపేయి జయంతి సంధ్భంగా మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తామ న్నారు. నేటి రాజకీయ నాయకులు వారిని స్ఫూర్తిగా తీసుకుని విలువలతో కూడిన నిస్వార్థమైన రాజకీయాలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి మహిళా మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి ఆలూరు నాగవేణి, బీజేపీ ఓ.బి.సి మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి గంజం.పెంచల ప్రసాద్,మైనారిటీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి షేక్.ఖాదర్ భాషా,ఓ.బి.సి జిల్లా కార్యవర్గ సభ్యుడు మహిమలూరు సతీష్ కుమార్, బి.జె.పి మండల ఉపాధ్యక్షులు వన్నెపంట బాలరాఘవరెడ్డి, కొప్పోలు మస్తానయ్య, జనార్ధనరావు, చీమల హరినారాయణ, చీమల వెంకట రమణయ్య, యువ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: క్రిస్మస్ పండుగను పురస్కరిం చుకొని, వలేటివారి పాలెం మండలం కాకర్లపాలెం చర్చిలో కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనల్లో కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు , పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు సోదరీమ ణులకు నేతలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సుఖ సంతోషాలతో పండుగను జరుపు కోవాలని ఆకాంక్షించారు. మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, నలబోతుల అంక య్య, కొండలరావు, అంకబాబు, హరికృష్ణ, బోడా మహేష్, కూనిపాలెం సర్పంచ్ రాజారమేష్, వలేటి నరసింహం, కాకుమాని హర్ష, ఆంజనేయులు, ఘట్టమనేని చెంచు నాయుడు, సాదు చెన్నకేశవు లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి : పట్టణం లోని బ్రిడ్జి సెంటర్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్, సదరన్ తెలుగు బాపిస్టు చర్చి, ట్రూ ఇవాంజిలికల్ ఫెలోషిప్ చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు పాస్టర్లు బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి : క్రిస్మస్ పర్వదిన వేడుకలలో భాగంగా కావలి మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని జర్నలిస్ట్ గర్రె వెంకటేశ్వర్లు పిలుపు మేరకు ఆయన నివాసానికి విచ్చేసిన ఆయన వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన వారికి విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాల్ రెడ్డి, పాలవల్లి పద్మనాభ రెడ్డి, అనుమల శెట్టి శివ, కావలి పట్టణ ప్రముఖ జర్నలిస్టులు వోలేటి నాగేశ్వ ర రావు, కందికట్టు నారాయణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు : క్రైస్తవ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించు కునే క్రిస్మస్ పర్వదిన వేడుక లను ఆత్మకూరు మున్సిపల్, పలు పంచాయతీలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ప్రార్థనా మందిరాలకు చేరుకున్న క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ఫాదర్లు బైబిల్ ద్వారా దైవ సందేశాన్ని వారికి వినిపించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని సెంటినరి తెలుగు బాప్టిస్టు చర్చి, పునీత చిన్న తెరసమ్మ చర్చిలతో పాటు పలు ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవ సోదరులు దానధర్మాలు నిర్వహించారు.

విశాలాంధ్ర- మనుబోలు: మనుబో లు మండలం కొమ్మలపూడి గ్రామంలోని పరిశుద్ధ యోహాన లూథరన్ సంఘం చర్చిలో ఆదివారం ఘనంగా క్రిస్మస్ వేడుక లు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా రెవరెండ్ శరత్ చంద్ర మాట్లాడుతూ 2000 సంవత్స రాల క్రితం దేవుడు భూ లోకంలోకి వచ్చాడని మానవులపై తమకున్న ప్రేమను చాటుకున్నారని మానవులు దైవభక్తికి దూరమవుతున్నారని తెలియజేయడానికి మానవ రూపంలో వచ్చాడని పేర్కొన్నారు. క్రిస్మస్ దేవుడి జన్మదినం సందర్భంగా సుఖసంతోషాలతో జరుపుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేవుని యందు కృపతో మెలగాలని సూచించారు. క్రిస్మస్ సందర్భంగా చర్చి సమీపంలో తెల్లవాదులు నాటకాలు, భక్తి పాటలు, క్రిస్మస్ తాత వేషధారణ తదితరులు జరిపారు. అంతేకాకుండా మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. చర్చిల వద్ద పండగ వాతావరణం నెలకొంది విద్యుత్ దీపాలతో శోభాయమానంగా చర్చిలను అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాలు ఎంపీటీసీ గుండాల శిరీష ,రమేష్, తేజ తదితర ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.

టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటా

- కోవూరు టీడీపీ ఇంచార్జి దినేష్ రెడ్డి

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు నియోజకవర్గం లోచుండు గుంట దళిత కాలనీ యువత టీడీపీ పార్టీలో చేరే నందుకు తాను అండగా ఉంటానని కోవూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం నెల్లూరు లోని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తనయుడు నివాసంలో 150మంది టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. వీరందరికి టీడీపీ కండువాతో ఆహ్వానం పలికారు. ఎస్సి, ఎస్సి, ఎస్టి రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మందా రవికుమార్, కోవూరు టీడీపీ మండలం కన్వీనర్ ఇంతా మల్లారెడ్డి నియోజకవర్గం టీడీపీ నాయకులు ముసలి సుధాకర్. మురళి, చెముకుల చైతన్య. బాల రవి.వినోద్. అనిల్. ఫైరోజ్, నాటకరాణి వెంకట్ ఆధ్వర్యంలో టీడీపీ లో చేరారు. పార్టీ బలోపేతం కొరకు పని చేసి దినేష్ రెడ్డి నాయకత్వం ను బల పరిచి చంద్రబాబు నాయుడు సీఎం కావాలని కృతనిశ్చయంతో ఉన్నా నని మందా రవికుమార్ అన్నారు. క్రిస్ మస్ రోజున పార్టీలో చేరడం పట్ల ఏసుక్రీస్. ప్రతి ఒక్కరికి శక్తి ని ప్రసాదిస్తారని దినేష్ రెడ్డి టీడీపీ కార్యకర్తలు కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అధికసంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం. రూ.8,33,401



విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవ స్థానంను దర్శించు కునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చు కొన్నారు.ఈ రోజు భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానంనకు వచ్చిన ఆదాయం 8,33,401 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 6,450 రూపాయలు, కుంకుమార్చన ద్వారా 20,400రూ, తలనీ లాలద్వారా రూ 30, 550రూ, వాహన పూజలద్వారా రూ.1,960 ప్రత్యేక దర్శనం ద్వారా రూ.1,57,800, స్థల పురాణం ద్వారా రూ.1,720, రూము అద్దెలు ద్వారా రూ. 18,540, కవర్లు ద్వారా 5,100లడ్డూ ప్రసాదం ద్వారా 1,55,165 రూపాయలు ,అన్న ప్రసాదముద్వారా 4,35,716 రూపాయలు మొత్తం 8,33,401 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

నేడు వంగవీటి మోహన రంగా వర్ధంతి

విశాలాంధ్ర - కావలి : వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఉదయం 10గంటలకు కావలి పట్టణంలోని రైల్వే రోడ్ రీడింగ్ రూమ్ ప్రాంగణంలో నిర్వహి స్తున్నామని రంగా అభిమాన సంఘం నాయకుడు దేవరకొండ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాయకుడు, బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి, పేదలకు ఎక్కడ అన్యాయం జరిగినా దైవం లా ప్రత్యక్షం అయ్యి వారికి న్యాయం జరిగే వరకు అండగా నిలబడి, తుదిశ్వాస వరకు పేదల కోసం పోరాడిన మహానుభావుడు రంగా అని తెలిపారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకర మన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పెద్దలు, యువకులు, కుల మత బేధం లేకుండా అన్ని వర్గాల నుంచి రంగా అభిమానులు పాల్గొని ప్రజానాయకుడికి ఘన నివాళి అర్పించాలని కోరారు.

భగవద్గీత కంఠస్త పోటీలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వ హిందూ పరిషత్ నుంచి సోమా సుబ్బారావు, గీతా వైభవ్ ఆశ్రమం నుండి నజీర్ బాషలు, బయ్యా శ్రీనివాస గుప్తా, మాజీ కౌన్సిలర్ గార్లపాటి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలకు చెందిన భవాని, మేధా పాఠశాలకు చెందిన దామినిలు జిల్లా స్థాయి భగవద్గీత పోటీలలో బహుమతులు గెల్చుకున్నారు.

ఘనంగా వాజపేయి జయంతి

విశాలాంధ్ర-రాపూరు: మాతృ భూమికోసం తన జీవితాన్ని త్యాగం చేసి దేశ అభివృద్ధి కి బాటలు పరచి ప్రపంచానికి భారత శక్తిని తెలియ జెప్పిన మార్గ దర్శకులు మాజీ ప్రధాని మంత్రి భారత రత్న అవార్డు గ్రహీత అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భం గా ఆదివారం మండల బిజెపి అధ్యక్షు లు దూడల పెంచలయ్య ఆధ్వర్యంలో రాపూరు మండల బిజెపి కార్యాలయంలో ఆయన చిత్ర ప టానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సామర్ల జయసింహ, మండల ప్రధానకార్యదర్శి తిక్కమనేని వెంకట రత్నం,కిసాన్ మోర్చ అధ్యక్షులు మాదిరెడ్డి ఆదిరెడ్డి,బిజెవైఎం అధ్యక్షులు ఎలికింటి ప్రదీప్ రెడ్డి,తెలియ నాయకులు, పాల్గొన్నారు.

అయ్యా.. మా పింఛన్లు తీసేశారు..!

- రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి వద్ద మహిళల ఆవేదన
- ఒక్క నెల్లూరు రూరల్ లోని 3 వేల పింఛన్లు రద్దు
- నగర కమిషనర్ కు ఫోన్ చేసిన రూరల్ ఎమ్మెల్యే
- వెంటనే రీ సర్వే చేయించాలని కోటంరెడ్డి ఆదేశం

విశాలంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో వివిధ నిబంధనల పేరుతో సుమారు మూడువేల పింఛన్లు రద్దయ్యాయి. దీంతో పలువురు పేద ప్రజలు, మహిళలు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కు ఫోన్ చేసి 'అయ్యా ..మా పింఛన్లు రద్దు అయ్యాయి.. .మాకు న్యాయం చేయండి...' అంటూ పింఛన్ల మీద తమ ఆధారపడి జీవిస్తున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంకు పలువురు చేరుకొని తమ ఆవేదనను ఆయన ముందు వెళ్లబుచ్చారు. నెల్లూరు రూరల్ పరిధిలోకి వచ్చే 26 డివిజన్ల తో పాటు 18 గ్రామ పంచాయతీలో సుమారు 3 వేలు పింఛన్లు రద్దయినట్లు అధికారిక లెక్కల్లో నమోద యింది. పేద ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆదివారం నెల్లూరు నగర కమిషనర్ హరితకు నేరుగా ఫోన్ చేశారు. రూరల్ నియోజక వర్గం లో రద్దయిన పింఛన్ల విషయంపై ఆయన ఆరా తీశారు. వివిధ నిబంధనల పేరుతో పేద ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకూడదని, రూరల్ కు సంబంధించి పింఛన్లు రద్దు కాకుండా మరోసారి రీ సర్వే చేసి అర్హులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం రీ సర్వే చేయించి పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ తెలిపారు.

చంద్రబాబు పర్యటనకు తరలిరండి: టీడీపీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఈనెల 28వ తేదీన కందుకూరు పట్టణంలో జరగనున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ వలేటివారిపాలెం మండలంలో, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాంతో కలిసి ఆయన ఆదివారం పర్యటించారు. ప్రతి గ్రామానికి వెళ్లి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, భారీగా జన సమీకరణ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు చరిత్రలో నిలిచిపోయేలా చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో, కందుకూరు నియోజకవర్గం లో వైసీపీ నేతల అవినీతి ఏ స్థాయిలో ఉందో చంద్రబాబు గారికి వివరిస్తామని చెప్పారు. ప్రజలు కూడా ఈ దుర్మార్గపు పాలనను వ్యతిరేకిస్తూ టీడీపీకి సంఘీభావం తెలపాలని కోరారు. ముఖ్యంగా విద్యావంతులు రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను గమనించి టీడీపీకి, చంద్రబాబుకి మద్దతు పలకాలని కోరారు. సామాన్య, మధ్యతరగతి మహిళలు నిత్యం ఎదుర్కొంటున్న కష్టనష్టాలను, చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. లిశివరాంలి మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. చంద్రబాబు ఒక్కరే రాష్ట్రాన్ని బాగు చేయగలరని ప్రజల నమ్ముతున్నారని, అందుకు తగ్గట్టుగానే రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, కూనిపాలెం సర్పంచ్

రాజా రమేష్,చెరువుపల్లి చినమల్యాద్రి, చెరువుపల్లి సాంబయ్య, చొప్పర రాఘవులు, కామినేని అశోక్,ముతకని రమేష్, ముతకని హనుమంతరావు, జరుపని లక్ష్మయ్య కామినేని అనిల్, కామినేని వీరయ్య, వంకదారి శ్రీదేవి, వలేటి నరసింహం, కాకుమాని హర్ష, ఆంజనేయులు, కాకుమాని హర్ష, ఘట్టమనేని చెంచు నాయుడు, సాదు చెన్నకేశవులు, అన్ని గ్రామాల పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్ వెంగళరావునగర్‌లో డీఆర్‌సిసి సభ్యులు స్వర్ణా వెంకయ్య ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరు స్రవంతి, రూప్ కుమార్ యాదవ్, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ ఏసు నాయుడు, స్థానిక కార్పొరేటర్ అవినాష్ వైసీపీ డివిజన్ ఇంచార్జ్ హాజరత్ నాయుడు తదితరులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ప్రతి ఏడాది పెద్ద ఎత్తున క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేత బల్లి వెంకయ్య, గద్దె సాల్మన్ రాజు, లాలం పెంచలయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు: క్రిస్మస్ సందర్భంగా ఆదివారం ప్రతి చర్చిలో ప్రత్యేక అలంకరణ లతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు జరిగాయి. రాపూరు లోని సైయింట్ పీటర్ పాల్స్ లూథరిన్ చర్చిలో రెవరెండ్ బిషప్ విజయ భాస్కర్ దైవ వాక్య సందేశాన్ని ఇచ్చారు. పిల్లలు, యువకులు పాటలు, డ్యాన్సులువేసి పండుగను ఘనంగా నిర్వహించారు. రెవరన్ బిషప్ విజయ భాస్కర్ దైవ వాక్య సందేశాన్ని వివరిస్తూ యేసుక్రీస్తు పుట్టిన రోజు సందేశాన్ని వివ రించారు. ఈ వేడుకలు సంఘ నిర్వాహకులు కాసిమాల నరసయ్య, కాసిమాల జయరావు, సందీప్, సురేష్, సతీష్, కళ్యాణి సంఘ జనాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్న సెయింట్ జోసఫ్ ఆర్.సి.ఎం. చర్చి నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో నగర శాసన సభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వుండాలని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కి ఆ యేసు ప్రభువు ఆశీస్సులు వుండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కాయల సాహిత్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ చర్చిలో బిషప్ మోజెస్ డి ప్రకాశం బ్లెస్సింగ్స్ తీసుకొని సర్వ సమాజ శ్రేయస్సును కాంక్షించే వారు కలకాలం వర్ధిల్లాలని తెలిపి క్రైస్తవ సోదరులకు జనసేన పార్టీ తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు రూరల్ ఆబాండెడ్ చర్చ్‌లో క్రీస్తు జన్మదిన ప్రార్థనలో ప్రపంచమంతా నిండి ఉన్న పవిత్ర సమయమున ప్రేమ మూర్తి పూజ్యులు టైటస్ నిర్మల్ కుమార్ ఆశీర్వాదం తో క్రైస్తవ సోదరుల క్రిస్మస్ వేడుకలలో పాల్గొని జనసేనలో మంచి నాయకునిగా ఎదగాలని కోరుకున్న గురువు నిర్మల్ కి బి ఆర్ అంబేద్కర్ ఆశయమైన అభివృద్ధి ఫలాలు అందరికీ అందేవిధంగా పవన్ కళ్యాణ్ తరపున పాటు పడతానని,జనసేన తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ క్రైస్తవ సోదరుల సోదరి మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు మండలం పరిధిలోని పోతి రెడ్డి పాలెం గ్రామంలో వెలసి ఉన్న కల్వరి బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం జరిగిన ఏసు జన్మదిన క్రిస్మస్ వేడుకల్లో కోవూరు జడ్పీటీసీ కవర గిరి శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ ప్రాధాన్యత గురించి వివరించారు. రెప రెండం దామెర్ల మధు సునీత దంపతులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడు తూ ప్రపంచ శ్రేయస్సును కాంక్షించే దయా మయుడు ఏసు క్రీస్తు జన్మదినమును పునస్క రించుకొని ప్రపంచవ్యాప్తంగా క్రిస్టియన్ సోదరులు పండగ జరుపుకోవడం పట్ల ఎంతో విశిష్ట త కలిగిన రోజు అని అన్నారు ఏసు క్రీస్తు సందే శాలను ప్రార్థన కారులకు వివరించారు. కోవూరు పట్టణంలో ని పలు చర్చిలలో పాస్టర్‌లు దేవుని సందే శాలను చదివి వినిపించారు. పలు దళిత గ్రామాల్లో వాడ వాడలా, వేడుకలు జరుపుకొన్నారు. నూతన దుస్తులు ధరించి భక్తి శ్రద్దల తో మండలం అంతా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల పిండి వంటలు, క్రిస్మస్ పండుగను అనందంగా జరుపు కొన్నారు. వేగూరు, మోడే గుంట, పడుగు పాడు, పెళ్లకూరు కాలనీ, గంగవరం పాటూరు, ఇన మడుగు, లేగుంట పాడు, జమ్మి పాలెం, కోవూరు, గుమ్మళ్ళ దిబ్బ, తదితర కాలనీలలో ఉన్న చర్చలలో వేడుకలు జరుపు కొన్నారు. ఈ కార్యక్రమం లో పోతి రెడ్డి పాలెం సర్పంచ్ నలుబోలు శ్రీవాణి, జొన్నవాడ దేవస్థానం బోర్డు సభ్యులు తిరుమూరు సుప్రజ, గంగవరం సర్పంచ్ ఏడెం లక్ష్మి కుమారి, ఉపసర్పంచ్ మోషా, ఎంపీపీ పార్వతి, మండలం నాయకులు గాజుల సుజన, ఆదిరెడ్డి అపర్ణ, గోడల సుధీర్, చేరుపాటి సుమతి, పొంగురు శిల్ప, అల్లం పాటి రత్నమ్మ, సుస్మిత పాల్గొన్నారు.

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలం లోని అని గ్రామంలో తూర్పు యర్రబెల్లి లలో క్రిస్మస్ సందర్భంగా ఆదివారం ప్రతి చర్చిలో ప్రత్యేక అలంకరణ లతో భక్తి శ్రద్దలతో ప్రార్ధన లు జరిగాయి. తూర్పు యర్రబెల్లి లోని దావీదు దైవ వాక్య సందేశాన్ని ఇచ్చారు. పిల్లలు, యువకులు పాటలు, డ్యాన్సులు చేసి పండుగను ఘనంగా నిర్వహించా రు. ప్రపంచ శ్రేయస్సును కాంక్షించే దయామయుడు ఏసు క్రీస్తు జన్మదినంను పునస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సోదరులు పండగ జరుపుకోవడం పట్ల ఎంతో విశిష్ట త కలిగిన రోజు అన్నారు. ఏసు క్రీస్తు సందే శాలను ప్రార్థన కారులకు వివరించారు. తూర్పు యర్రబల్లి ని పలు చర్చిలలో పాస్టర్ లు దేవుని సందేశాలను చదివి వినిపించారు. పలు దళిత గ్రామాల్లో వాడ వాడలా, వేడుకలు జరుపుకొన్నారు. నూతన దుస్తులు ధరించి భక్తి శ్రద్దల తో మండలం అంతా వేడుకలతో మారు మారు మోగింది. వివిధ రకాల పిండి వంటలు, క్రిస్మస్ పండుగను అనందంగా జరుపు కున్నారు. ఈ వేడుకలు సంఘ నిర్వహకులు సంఘ జనాలు పాల్గొన్నారు.

చరిత్రలో లేని విధంగా పేదలకు సంక్షేమ పథకాలు

- మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండ లం, పాలిచెర్లపాడు గ్రామంలోని ఎస్.సి. కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ, వివిధ పథకాల కింద వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొలుత మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదల సంక్షేమానికి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పట్ల ప్రజలందరూ సంతృప్తిని వ్యక్తం చేస్తూ సుఖసంతోషాలతో వున్నా రన్నారు. ప్రత్యేకించి పాస్టర్స్ ను గుర్తించి వారికి గౌరవ వేతనం చెల్లించ దం గాని, చర్చిలను అభివృద్ధి చేయడం గాని ఇలా అనేక కార్యక్ర మాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నా రు. ప్రతి ఒక్క వర్గాన్ని, ప్రతి ఒక్క మతాన్ని వారి మనోభావాలను గౌరవించి వారు సమాజంలో గౌరవ ప్రథంగా జీవించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుస్మిత, సర్పంచ్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేటలో వర్షం ఆందోళనలో మెట్ట రైతులు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి వల్ల ఏఎస్ పేట మండలం లో ఆదివారం వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి వర్షం రావడంతో మెట్ట రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన తుఫాను వల్ల ఇబ్బందులు పడ్డ రైతులు గత వారం రోజులుగా ఎండకాయడంతో ఊరట చెందారు. అయితే ప్రస్తుతం మళ్ళీ అల్పపీడనం వల్ల మూడు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన విషయం విధితమే. ప్రస్తుతం మండలంలో రైతులు మెట్ట పైర్లు సాగు చేసి ఉన్నారు. మినుము రైతులు మినుము కోత కు రావడంతో పలుచోట్ల ఇనుము కోతలు మొదలుపెట్టారు. పొలాల్లోనే మినుము ఓదేలు ఉన్నాయి. ప్రస్తుతం వర్షం వల్ల పొలాల్లో ఉన్న ఓదెలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పైర్లు ప్రస్తుతం కోతల సమయంలో వర్షం కురవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని వారు తెలిపారు. కొట్టుడుకు వచ్చిన పొగాకు తోటల సైతం ప్రస్తుత వర్షం వల్ల పాడైపోతుందని పొగాకు రైతులు తెలిపారు. మండలంలోని వరి సాగు చేస్తున్న రైతులకు మాత్రం ఈ వర్షం ఊరట కలిగించింది.

జీవో 54 ప్రకారం ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించాలి

విశాలాంధ్ర - సీతారామపురం: ప్రస్తుతం నిర్వహించనున్న ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ ప్రహసనంగా మారిందని, అనేక అసంబద్ధ నిర్ణయాలతో బదిలీల జీవోలు 187, 190లు రూపొందించబడి ఉన్నాయని, తాజా ఉపాధ్యాయ బదిలీల జీవోలను రద్దుచేసి 2020 ఉపాధ్యాయ బదిలీల జీవో 54 ప్రకారం ప్రస్తుత ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించాలని నెల్లూరు జిల్లా ఎస్టియు ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు డిమాండ్ చేశారు. నేడు క్రిస్మస్ పండుగ సందర్భంగా సీతారామపురం ఎస్టియు ప్రాంతీయ కార్యాల యంలో ఉపాధ్యాయ మిత్రులకు, ఎస్టియు అభిమానులకు ఎస్టియు నెల్లూరు జిల్లా శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భం గా అప్పన ఏడుకొండలు మాట్లాడుతూ ప్రస్తుత ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ప్రహసనంగా, అనేక అసంబద్ధ, అప్రజాస్వామిక నిర్ణయాలతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రిఫరెన్షియల్ కేటగిరి విషయంలో గాని, స్పౌజ్ వినియోగించడంలో గాని, ఓల్డ్ స్టేషన్ పాయింట్లు కేటాయింపు విషయంలో గాని అనేక అనుమానాలు ఉన్నాయనిబీ మెర్జింగ్, రీఅప్పోర్సేమెంట్ ప్రక్రియల వల్ల సర్ ప్లస్ ఉపాధ్యాయులు లతో పాటు ఎనిమిది సంవత్సరాల పాటు లాంగ్ స్టాండింగ్ ఉపాధ్యాయులు కూడా ఈ పాయింట్ల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఉపాధ్యాయ బదిలీలకు అప్లై చేసిన వారు, తప్పనిసరి బదిలీ కావలసిన వారి తో సహా ఎక్కువ మంది ఉపాధ్యాయులు మానసిక ఆందోళన చెందు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఈ బదిలీల వల్ల అన్యాయం, నష్టం జరుగుతుందని అనేకమంది ఉపాధ్యా యులు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అంతేకాక మొత్తం ఉపాధ్యాయ ఖాళీలను ప్రదర్శిస్తారో లేదో అని ఆవేదన చెందుతూ ఏ ఒక్క ఉపాధ్యాయ ఖాళీని బ్లాక్ చేయవద్దని ఆవేదనతో కోరుతున్నారని ఆయన అన్నారు. ప్రస్తుత బదిలీల షెడ్యూలును వాయిదా వేసి శాశ్వత బదిలీల కోడ్ రూపొందించి వేసవి సెలవుల్లో బదిలీల ప్రక్రియ చేపట్టాలని , అలాకాని పక్షంలో 2020 లో ఎలాంటి సమస్యలు లేకుండా అందరికీ ఆమోదయోగ్యంగా నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీల మార్గదర్శకాల జీవో 54 ప్రకారం ఉపాధ్యాయ ఖాళీలను బ్లాక్ చేయ కుండా, అన్ని ఖాళీలు ఉన్న ప్రదర్శించి ఉపాధ్యాయ బదిలీలను నిర్వహించాలని అప్పన ఏడుకొండలు డిమాండ్ చేశారు.

జమున స్మారక జాతీయ స్థాయి నానీల పురస్కారం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: డాక్టర్ పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డి గృహంలో జమున స్మారక జాతీయ స్థాయి నానీల పురస్కారం డాక్టర్ జయప్రద నవలా పురస్కార సభ పెన్నా రచయితుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ పెళ్ళకూరు జయప్రద స్వామి రెడ్డి రచించిన వైద్య పరిజ్ఞానం ఇంట్లో ఆరోగ్యం ఆవిష్కరించారు. మెట్టు రామచంద్ర ప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కాళిదాసు పురుషోత్తం పుస్తకావిష్కరణ చేశారు. మోపూరు పెంచల నరసింహ మొదటి ప్రతిని స్వీకరించారు. సభ నిర్వహణ, సమన్వ యకర్త అధ్యక్షు లు అవ్వారు శ్రీధర్ బాబు వ్యవహరించారు. నవలా పురస్కారం గ్రహీత ప్రభాకర్ జానీ ని అమ్మ నానీల రచయిత పుచ్చకాయల బ్రహ్మాజీరావుని సత్కరిం చారు. హీరో నవలను శిరం శెట్టి కాంతారావు ,అమ్మ నానీలను కొండ్రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి సమీక్ష చేశారు. గోవిందరాజు సుబద్రా దేవి , కోసూరు రత్నం, పెరుగు రామకృష్ణ ,చిన్ని నారాయణ రావు, ఈత కోట సుబ్బారావు, పాతూరి అన్నపూర్ణ పాల్గొన్నారు. సుమారు 30 మంది కవులు కవి సమ్మేళనం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పెన్నా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.

విద్యార్థులు ఆదర్శప్రాయంగా ఎదగాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: విద్యార్థులు ఆదర్శప్రా యం గా ఎదగాలని, తాము చదువు చెప్పిన విద్యార్థులు నేటి సమాజంలో ఆదర్శప్రాయంగా ఎదిగినప్పుడే గురువు లకు మేలు చేకూర్చిన వారు అవుతారని బ్రహ్మ దేవం ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపా ధ్యాయుడు కొండయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు తెలిపారు. 2000 , 2024 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ముత్తుకూరు మండలం, బ్రహ్మదేవ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వద్ద విద్యనభ్యసించిన నాటి విద్యార్థి నేటి యువకుడని, ఒక్కొక్కరు ఒక్కో రంగంలో ఉండి వారు ఉన్న రంగంలో ఉన్నత స్థాయికి ప్రతి ఒక్కరు ఎదగాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయుల కోరారు. తొలుత తమకు చదువు చెప్పి తమను ఉన్నత స్థాయికి తీసుకుని వచ్చిన గురువులకు విద్యార్థులు శాలువా లు కప్పి సన్మానం చేశారు. ఒక్కొక్క విద్యార్థి రాము చదువుకునే రోజుల్లో ఇక్కడ ఎలా ప్రవర్తించాము? ప్రస్తుతం ఎలా ఉన్నాము? ఏ స్థాయిలో ఉన్నాము? అనే విషయాలను వేదిక వైపు వచ్చి నెమరే సుకున్నారు. పూర్వపు విద్యార్థులు పట్నం వెంకటేశ్వర్లు, షరీఫ్, బైన రాజేష్ లు, ఇతర విద్యార్థు లు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయకుమార్, చంద్రశేఖర్, ప్రసాద్, పరంధామ య్య, మధు, రాఘవ, విజయ్, మహేశ్వరి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇందూరు మోహిత అధ్యక్షత వహించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1990వ సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రాపూరు మేజర్ పంచాయతీలోని మల్లమ్మగుంటలో నివాస ముంటున్న స్నేహితుని ఇంటిలో జరిగిన కార్యక్రమంలో కలసిన సంద ర్భం గా అందరూ సంతోషంగా ఆనందోత్సా హాలతో జరుపు కున్నామని అనంతరం గుర్తుగా రాపూరు లోని ప్రభుత్వా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశామన్నారు. అందులో క్రిస్టమస్ పండుగ కావడం అందరం కలవడం చాలా సంతోషంగా గడి పామని, మళ్లీమళ్లీ కలుసుకుని ఇలాంటి మంచి పనులు చేయాలని వారు నిర్ణయించు కున్నామని తెలిపారు.

వైసీపీలో పెద్ద ఎత్తున చేరికలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్ ఇందిరానగర్లో వైసీపీలో ఆదివారం పెద్ద ఎత్తున నూతన చేరికల కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక కార్పొరేటర్ అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ సిద్ధాంతాలు నచ్చి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు. కొత్తగా చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. శశికళ, కమలమ్మ, విజయ్ కుమార్, సుగుణ తో పాటు సుమారు వందమంది పార్టీలో నూతనంగా చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అవినాష్, ప్రభాకర్ రెడ్డి అజీజ్ మూర్తి, నంద, శివ పాల్గొన్నారు.

ఏఎస్ పేటలో కేకే సూపర్ మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రముఖ యాత్ర స్థలం అయిన ఏఎస్పేట మండల కేంద్రంలో మెయిన్ బజార్లో నూతనంగా కేకే సూపర్ మార్కెట్ ఆదివారం ప్రారంభించారు. స్థానిక నగరా ఖానా సెంటర్ సమీపం లో కేకే రెసిడెన్సి నిర్వాహకులు ఖాజా వినియోగదారులకు అవసరమైన ఫ్యాన్సీ, ప్రావిజన్ తో పాటు అన్ని రకాల వస్తువులు ఒకే చోట దొరికే విధంగా సూపర్ మార్కెట్ ప్రారంభించారు. నాణ్యమైన వస్తువులు ఆత్మకూరు, నెల్లూరు తదితర ప్రాంతాల్లో మాదిరిగా హోల్ సేల్ ధరలకే రిటైల్ అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ మండల కన్వీనర్ పి సుబ్బారెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సంధాని భాష, వోక్ బోర్డు జిల్లా వైస్ చైర్మన్ శౌకత్ అలీ, వివేకా నంద రెడ్డి, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

నేటి'ఇదేం ఖర్మ-మనరాష్ట్రానికి..' వాయిదా

విశాలాంధ్ర-రాపూరు: ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులు నేపథ్యంలో టీడీపీ అధిష్టానం నిర్ణయం మేరకు జరుగుతున్న 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం రాపూరు పట్టణంలో సోమవారం నిర్వ హించాల్సి వుందని వర్షాల కారణంగా వాయిదా పడినట్లు టీడీపీ మండల అధ్యక్షులు దందోలు వేంకటేశ్వరరెడ్డి తెలిపారు. తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షులు పట్టణ అధ్యక్షులు షేక్.ముక్తార్, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధాల సంఘాలు ఈ మార్పును గమనించి సహకరించాలని పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ముక్తార్ ఒక ప్రకటనలో తెలిపారు.

మూడేళ్ల చిన్నారి మిస్సింగ్ కలకలం..

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: : కుక్కల గుంట మహాలక్ష్మి అలయం సమీ పంలో యాచన చేసుకునే కుటుంబం లోని మూడేళ్ల చిన్నారిని కొందరు అప హరిం చారు. బుచ్చిరెడ్డి పాలెం మండలం కొండా గుంట ప్రాంతానికి చెందిన ఒక కుటుంబం యాచన నిమిత్తం నెల్లూరు నగరానికి వచ్చినట్టు, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మూడు ప్రత్యేక బృందాల తో దర్యాప్తు చేస్తున్నట్టు మూడో పట్టణ సీఐ అన్వర్ బాషా తెలిపారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ 31 యాన్యువల్ కన్వెన్షన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్ లో ప్రారంభమైన వాకర్స్ ఇంటర్నేషనల్ 31 యాన్యువల్ కన్వెన్షన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిఆరోగ్యకర సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒకరు తప్పనిసరిగా ప్రతిరోజు వాకింగ్ ను తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యం లేకుంటే ఎంతోమంది అర్ధాంత రంగా జీవితాలు మధ్యలోనే ఆగిపోయా యన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలనికోరినమంత్రిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ముఖ్య నాయకులందరూ ప్రతిరోజు ఉదయాన్నే అలవాటు చేసుకున్నారని తెలిపిన మంత్రి .ఆరోగ్యం పై అవగాహన కల్పించడంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ అగ్రస్థానంలో ఉందని, ప్రభుత్వపరంగా ఈ సంస్థకు సహాయ సహకరాలు ఎప్పుడు ఉంటాయని మంత్రి అన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ కు గవర్నర్ గా ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులను అందించిన మంత్రి గోవర్ధన్ రెడ్డి. వాకర్ ఇంటర్నేషనల్ 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాకానిని వాకర్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

భగవద్గీత కంఠస్థ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగరం స్థానిక మూలాపేటలోని వేద స్కూలులో విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ఆదివారం నిర్వహించారు. గీతా జయంతి సందర్భంగా నెల్లూరు నగరంతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతా ల్లో భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి నెల్లూరు నగరంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. సుమారు 300 మంది పైగా విద్యార్థిని విద్యార్థు లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రాంత సత్సంగ ప్రముఖ సోమ సుబ్బారావు మాట్లాడుతూ భారత జీవన నాడీ భగవద్గీత ఆచరణమే అని అన్నారు. విదేశీయుల సైతం భగవద్గీతను పఠిస్తూ మానసిక ఒత్తిడిని జయిస్తున్నారని పేర్కొంటూ, ఈరోజు ఇంత మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం పట్ల వారిని అభినందించారు. ప్రతి విభాగంలో మొదటి ,ద్వితీయ, తృతీయ బహుమతులు పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రాలు భగవద్గీతను అందిం చారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత పోటీల కన్వీనర్ భయ్యా శ్రీనివాసులు గుప్తా ,విహెచ్పి ఉపాధ్యక్షులు మిద్దె శ్రీనివాసరావు సహకార దర్శులు రాజేంద్రప్రసాద్, నాగ ఫణి శర్మ ,విశ్వనాథ్ ,శశి కుమార్ గీతా వైభవ ట్రస్ట్ అధినేత నజీర్ భాష ,ఎం రామ్మోహన్, ఏవిఆర్ మోహన్ రావు ,ఎడవల్లి సురేష్ పద్మావతి, అనురాధ పాల్గొన్నారు.

అదృష్ట వశాత్తు..
తల్లి, తనయుడు ప్రాణాలతో బయట పడ్డారు

విశాలాంధ్ర -కోవూరు: పడుగుపాడు మినీ బైపాస్ అన్న పూర్ణ బేకరి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో తల్లి, తనయుడు ప్రాణాలతో బయట పడిన సంఘటన చోటు చేసుకొంది. వివరాలు ఇలా ఉన్నాయి, తల్లి, కుమారుడు, పెండ్లి పనులపై స్కూటీ లో ప్రయాణిస్తున్న సమయంలో పడుగుపాడు వద్ద వస్తున్న ఆర్‌టిసి బస్సు స్కూటీని ఢీకొనడంతో ఆ యువకుడు బస్సు కింద పడి పోయి, ప్రాణాలు తో బయట పడ్డారు. వెనక కూర్చొని ఉన్న తల్లి పక్కకు పడి ఎటువంటి గాయాలు లేకుండా, అదృష్ట వశాత్తు బయటకు వచ్చారు. ఆర్‌టిసి డ్రైవర్ చాక చక్యంగా వారిని తప్పించారు. కొద్ది సేపు ట్రాఫిక్ కు అంత రాయం ఏర్పడింది. కోవూరు పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసినట్లు సమాచారం.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, ఇరగాలమ్మ గుడి సెంటర్ వద్ద గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిర్వహించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అంది స్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా? లేదా? అని అగిడి తెలుకొని, వారికి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ, డివిజన్లో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం 41వ డివిజన్ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో కలసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ కువకుల విజయలక్ష్మి , వైసీపీ సీనియర్ నాయకులు మిద్దె మురళీకృష్ణ యాదవ్, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్య వైద్య ప్రోత్సాహక పారితోషికం పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు పొగతోట గాంధీ నగర్ ప్రాంతంలో నిర్మించిన ఆది శంకర ఆనంద నిలయం ప్రాంగణంలో చక్రాల వారి ట్రస్ట్ నెల్లూరు వారు ప్రతిసంవత్సరం అందిస్తున్న విద్య వైద్య ప్రోత్సాహక పారితోషికం పంపిణీ ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనంద కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పదకొండు మంది బిటెక్, యంటెక్, యంఫార్మసీ చదువుతున్న విద్యార్థులకు రూ10 వేలు చొప్పున ఒకరికి వైద్య సహాయం నిమిత్తం రూ. 20 వేల రూపాయలు పోత్సాహక పారితోషికాలు అందచేశారు. ఈ కార్యక్రమం ప్రారంభిస్తూ మేనేజర్ చక్రాల వేంకట లక్ష్మీ నరసింహం విచ్చేసిన వారందరినీ స్వాగతిస్తూ ముందస్తు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సంస్థ విధివిధానాలు వివరించారు. ఇప్పటివరకు తమ స్వంత మూల నిధిపై వస్తున్న వడ్డీల మొత్తం పారితోషికాలు గత 15సంవత్సరాలుగా ఇస్తున్నామని ఎవరైనా దాతలు మూలనిధికి విరాళాలు అందిస్తే ఇంకా ఎక్కువ మందికి సహాయం చేస్తామని తెలిపారు దాతలు తమ కుటుంబ సభ్యుల పేరిట ప్రోత్సాహకాలు అందచేయాలని అనుకుంటే ఆమేరకు సాంవత్సరిక వడ్డీ వచ్చినట్లు తగుమొత్తం ట్రస్ట్ వారితో కలిసి జాయింట్ గా ఫిక్సుడు డిపాజిట్ చేసి వడ్డీ మాత్రం ట్రస్ట్ ఖాతా కి జమ అగునట్ల ఏర్పాటు చేస్తే ప్రతి సంవత్సరం వారి పేరిట ప్రోత్సాహకములు అందిస్తామని దాతలే స్వయంగా ఇవ్వవచ్చని తెలిపారు చక్రాల ఆనంద కుమార్ అధ్యక్షోపన్యాసంలో దాతలు స్పందించి చిన్న చిన్న మొత్తాల్లో విరివిగా విరాళాలు అందచేసినచో ఇంటర్ , డిగ్రీ విద్యార్థులకు కూడా ప్రోత్సాహక పారితోషికాలు ఇస్తామని తెలిపారు. ఇంకా ఆది శంకర ధ్యాన మందిర కమిటీ తరపున యతిభిక్షా నిధి ని ఏర్పాటు చేయాలని అను కుంటున్నామని ప్రకటించారు. హిందూ కుటుంబంలో దంపతులు రోజుకు ఒక రూపాయి వంతున నెలకు 60 రూపాయలు కానీ సంవత్సరం నకు ఒకేసారి 730 రూపాయలు చొప్పున కానీ మందిరానికి సమర్పిస్తే ఆశ్రమ స్వీకరణ చేసిన యతీశ్వరులకు భిక్ష నిమిత్తం వినియోగం చేస్తామని తెలిపారు. ప్రతి చిన్న మొత్తమైనా రసీదు ద్వారా స్వీకరించి తదుపరి వినియోగ వివరాలు అందరికీ తెలుపుతామని ప్రకటించారు. ట్రస్ట్ కార్యదర్శి ములుముడి ఉదయ కుమార్, కోశాధికారి తొండేపి శ్రీనివాసరావు, ధర్మకర్తలు చిలకపాటి శ్రీరామ్మూర్తి, పామర్తి, లీలామోహన్, ఆది శంకర ధ్యాన మందిర కమిటీ సభ్యులు మైపాడురాజా, పీవీ ప్రసాద్, మారెప్ప నాగజ్యోతి పాల్గొన్నారు. పీ సాయిచరిత, టీవీయస్ సాయికిరణ్, టీవీ హిమజ, యం వైష్ణవి,యం వీ యస్ రాజేష్ కుమార్, వీ స్రవంతి, జేవీ సాయిరూప, జీలీలామోహన, బీయస్ రాఘవేంద్ర, వై హేమ, డీ నితీష్ కుమార్ లకు విద్య పారితోషికాలు, వీ చంద్రశేఖర్ కి వైద్య సహాయం అందచేశారు. ఏర్పేడు వ్యాశాశ్రమ పీఠపాలిత దత్తాత్రేయ ఆశ్రమ నిర్వాహకులు దయానంద స్వామి ,ఉచ్చి భువనేశ్వరీ ప్రసాద్, గుడ్లదొన వరప్రసాదరావు, జంగాశివకుమార్,గడ్డం జయలక్ష్మి విచ్చేశారు.

వైసీపీ ప్రభుత్వ నూతన సంవత్సర కానుకగా పింఛన్ల తీసివేత: జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 223వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ మసీదు సెంటర్ వీధి ప్రాంతాలలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఇంటికి తిరుగుతున్నా పింఛన్లు తీసేశారని, పథకాలు కోత పెట్టారని చెబుతున్నారని, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు నూతన సంవత్సర కానుకగా ఈ ఏరివేతలు చేస్తున్నట్లుగా ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం వంటి వాటికి, ప్రభుత్వ ఉద్యోగులకు నెల నెలా జీతాలు ఇచ్చేందుకు నిధులు లేకుండా ఖజానాను ఊడ్చేశారని, ఇప్పుడు పథకాలు, పింఛన్ల వంతు వచ్చిందని దుయ్యబట్టారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆనందంగా పండుగ జరుపుకోవాల్సిన బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేకమంది నేడు తమ పింఛన్ ఎత్తే శారని ఆవేదన తో తమ వద్ద వాపోతు న్నారన్నారు. రాష్ట్రంలో నిజమైన అభి వృద్ధి జరిగి, ప్రజా సంక్షేమం అర్హులంద రికీ చేరాలంటే పవన్‌కళ్యాణ్ ముఖ్య మంత్రి కావాలని, ప్రజలందరి ఆశీస్సు లతో ఆ రోజు ఎంతో దూరంలో లేదని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.